# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

మంగళవారం 12 నవంబర్ 2024 : పేజీలు 8


## దేవాలయాలు దర్శించుకున్న ముక్కా వరలక్ష్మమ్మ



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) శ్రీశ్రీ ఉమాదేవి సమేత గోకర్ణేశ్వర స్వామివారిని దర్శించుకున్నా ముక్కా వర లక్ష్మమ్మ పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం శుభ సందర్భంగా ఓబులవారి పల్లి మండలం బొమ్మవరం కమ్మపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు గొంగడాయి గుట్టుమీద వెలిసినటువంటి దేవాలయాన్ని అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ శ్రీ ఉమాదేవి సమేత గోకర్ణేశ్వర స్వామి వారిని దర్శించుకొనిన, అనంతరం ప్రత్యేకంగా పూజలును నిర్వహిం చారు. గ్రామ ప్రజలు ఆలయ కమిటీ వారు సన్మానించి తీర్థ ప్రసాదాలును అందజేసారు. కార్యక్రమంలో ఆమెతో పాటు గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్

## సహకరించిన మరో ఇద్దరిపై చర్యలు
## కర్నూల్ రేంజ్ డీఐజి కోయ ప్రవీణ్ వెల్లడి

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రారవీందర్ రెడ్డి, అతనికి నేరస్థుడని తెలిసి కూడా ఆశ్రయం కల్పించిన మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కర్నూల్ రేంజి డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్, ఇన్ చార్జ్ ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడులు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియాకు వివరాలు వెల్లడించారు. వర్రా రవీంద్ర రెడ్డి(38) తండ్రి వర్రా సూర్యనారాయణ రెడ్డి, కొంద్రెడ్డి పల్లి గ్రామం, వేముల మండలం, పులివెందుల తాలూకా అను అతను గత ఆరు, ఏడు సంవత్సరాల నుండి వాట్సాప్, పేస్ బుక్, ఇతర సోషల్ మీడియా ద్వారా వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ కి వ్యతిరేకులైన వివిధ పార్టీల నాయకులపైన, మహిళలపైన అబద్దపు, అశ్లీల మార్ఫింగ్ ఫోటోలు, కంటెంట్‌ను పెడుతూ వివిధ నాయకుల, మహిళల ఆత్మ స్థైర్యాన్ని సమాజంలో దెబ్బతీసే విధంగా కుట్రపూరి తంగా వ్యవహరించాడు. దీని వలన వివిధ కులాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని, శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నాడు. దీనికి గాను కొందరు ప్రముఖులు వ్యవస్థగా ఏర్పడి అసాంఘిక శక్తులతో పనిచేస్తూ ధన సహాయం చేస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు. దీనిలో భాగంగా నవంబర్ 8వ తేదీన పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.సి వర్గానికి చెందిన పుల్లప్ప గారి హరి(సింహాద్రిపురం) అను అతను పులివెందుల పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదుపై క్రైమ్ నంబర్ 409/24 సెక్షన్ /సెక్షన్ 386 ఐపిసి 196, మేరకు



కేసు నమోదు చేశారు. జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పులివెందుల డి.ఎస్.పి ఉత్తర్వుల మేరకు ఈ కేసులోని ముద్దాయి వర్రా రవీంద్ర రెడ్డి ని అరెస్ట్ చేసేందుకు మూడు బృందాలు రంగంలోకి దిగాయి. వివిధ ప్రాం తాలలో వర్రా రవీంద్ర రెడ్డి ఆచూకీ కొరకు గాలిస్తుండగా నవంబర్ 10వ తేది రాత్రి సుమారు 11:35 గంటలకు ప్రకాశం జిల్లాలోని కుంట – ఆత్మకూరు పోవు రహదారిలో జమ్మలమడుగు అర్బన్ సి.ఐ లింగప్ప ఆధ్వర్యంలోని బృందం వాహన తనిఖీలు చేయుచుండగా ముద్దాయి వర్రా రవీంద్ర రెడ్డి, అతనికి ఆశ్రయం కల్పించిన గుర్రంపాటి వెంకట సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బా రెడ్డి వయసు 33 సం.లు నల్లింగాయ పల్లి గ్రామం, కమలాపురం మండలం, గురజాల ఉదయ కుమార్ రెడ్డి సున్నపురాళ్ల పల్లి గ్రామం, ఎర్రగుంట్ల మండలం అనే అతనిని, వారు ప్రయాణిస్తున్న కారుతో పాటు స్వాధీనం చేసు కుని ముగ్గురు ముద్దాయిలను, కారును సోమవారం పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ కడప నగరంలోని చింతకొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్ వద్ద దర్యాప్తు నిమిత్తం హాజరు పరచగా డి.ఎస్.పి మురళి వారి యొక్క నేర ఒప్పుదల స్టేట్ మెంట్ ను రికార్డ్ చేసిపై ముగ్గురుని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సూర్య ప్రకాష్‌బాబు, కడప డిఎస్పీ వెంకటేశ్వరు, సి.ఐ., ఎస్.ఐ.లు పాల్గోన్నారు.

## మంచాన పడ్డ నెహ్రూ నగర్

- కలుషిత నీరే కారణం
- వైద్యం కోసం జేబుకు చిల్లులు
- లబోదిబో అంటున్న బాధితులు



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ లక్కిరెడ్డి పల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రు నగర్ మంచాన పడింది. గతంలో కురిసిన వర్షాలకు నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలి, ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు టైఫాయిడ్ జ్వరం సోకడం, జ్వరం వచ్చిన వారికి కీళ్ల నొప్పులు కూడా ఎక్కువగా ఉండడం, జ్వరం వదిలేసినప్పటికీ వ్యవసాయ పనులుచేసుకోలేక ఇబ్బంది పడుతున్నామని, ఈ జ్వరంతోపాటు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు, కూడా కొందరికి వస్తున్నాయని, పల్లెలో ప్రతి ఇంటికి ఇద్దరు ముగ్గురు జ్వరం బారిన పడిన బాధితులు ఉన్నారని, ఆరోగ్య శాఖ వారు మొక్కుబడిగా మెడికల్



క్యాంపు నిర్వహించి చేతులు దులుపుకున్నారని, పల్లెలో ఇంటి ఆవరణ చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లడం గానీ, డిడీటీ స్ప్రే, ఫాగింగ్ చేపట్టలేదని ఊరిలో బోరింగ్ నీటిని పరీక్ష నిమిత్తం తీసుకెళ్లి పరీక్ష చేసి ఆ నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉందని, ఆ నీటిని త్రాగవద్దని వైద్య సిబ్బంది తెలియజేశారని, మినరల్ నీరు తెచ్చుకోవాలంటే లక్కిరెడ్డి పల్లికి వెళ్లాల్సి వస్తోంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య శాలలో సరైన సదుపాయాలు లేక లక్కిరెడ్డిపల్లె, రాయచోటి, కడప ప్రైవేట్ హాస్పిటల్స్ నందు వైద్యం చేయించుకుని జేబుకు చిల్లులు పడుతు న్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిశుద్ధికి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# వైసిపి కోవర్ట్‌లారా ఖబర్దార్

## పసుపు కండువా కప్పుకుని ములుగు నీళ్లు తాగుతారా?
## దమ్ముంటే ఆరోపణలు నిరూపించాలి
## నిజాయితీగా ఉన్నాం కాబట్టే ఎన్టీఆర్ సాక్షిగా సవాల్ విసిరాం





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ వైసిపి కోవర్టు ల్లారా ఖబర్దార్ అంటూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పోలి శివకుమార్ ఎన్టీఆర్ సాక్షిగా కోవర్టకు హెచ్చరికలు పంపారు. ఆదివారం జరిగిన కొన్ని సంఘటనలకు సోమవారం ఉదయం 11 గంటలకు ఎన్టీఆర్ సాక్షిగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కొందరికి సవాల్ విసిరారు. అనుకున్నట్టు గానే 11 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించి ఆరోపణ లు నిరూపించాలని వేచి చూశారు. అయితే ఈ సవాల్ ని స్వీకరించి ఎవరూ ముందుకు రాకపోవడంతో వారే మీడియా ముందుకు వచ్చా రు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే చందంగా టిడిపిలో ఉంటూ వైసిపి పాట పాడుతున్న నాయకులకు కనీస జ్ఞానం ఉండాలని, గడిచిన ఐదేళ్లలో ఎవరి వల్ల అయితే టిడిపి నాయకులు అనేక ఇబ్బందులు ఎదు ర్కొన్నా రో ప్రస్తుతం ఆ నాయకుడితో అంట కాగుతున్న నాయకులకు కనీస జ్ఞానం ఉందా అని వారు ప్రశ్నించారు. రాజంపేటలో వైసీపీ నాయకు లకు టిడిపిని తాకట్టు పెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ 4లో

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : భారత దేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం పులివెందుల మునిసిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ , మరియు వైస్ చైర్మన్ హఫీజ్, కమిషనర్ రాముడులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజా ద్ జయంతి రోజు జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని, మునిసిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్క విద్యార్థి చదువుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు,కార్యక్రమం లో కౌన్సిలర్ ఖాదర్ భాష,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాల గ్రంధాలయ, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు మాట్లాడుతూ దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా ఆజాద్ 11 ఏళ్ల పాటు విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. నవంబర్ 11న కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంధాలయ అధికారి మాధవరావు మాట్లాడుతూ యుజిసి, ఐఐటిలు తదితర విద్య రంగాలకు ఎంతో కృషి చేసి, భావితరాలకు ఆదర్శప్రాయుడైనారని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ నాగలక్ష్మిదేవి, డాక్టర్ ఓబుల్ రెడ్డి, సతీష్, సుధాకర్, రామకృష్ణ, షఫివుద్దీన్, అరవింద్, రాజారెడ్డి, జనార్దన్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### అదనపు ఎస్పీకి పాత్రికేయుల వినతి



కడప క్రైమ్ మేజర్ న్యూస్ :వైఎస్సార్ జిల్లా వేంపల్లి రిపోర్టర్ చిన్న దస్తగిరి రెడ్డి పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని తెలుగు జర్నలిస్ట్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా ఆడిషనల్ (అడ్మిన్) ఎస్పీ ప్రకాష్ బాబుకు సోమవారం పలువురు పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు.సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని జర్నలిస్టులకు జిల్లా అడిషనల్ ఎస్పి ప్రకాష్ బాబు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ ఉప్పు శ్రీకాంత్, కో కన్వీనర్ కృష్ణమూర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కో కన్వీనర్ రామచంద్ర, సలహాదారులు సుధీర్ కుమార్, పలువురు కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాంసాధారిత ఆహార ఉత్పత్తులపై శిక్షణ

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు నందు ఎస్సీ ఉప ప్రణాళిక కింద మాంసాధారిత ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కెవికె సమన్వయ కర్త వీరయ్య మాట్లాడుతూ కె.వి.కె వారు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని,శిక్షణ పొందిన తర్వాత ఆసక్తితో ఆచరణలోకి తీసుకురావాలని తెలియజేశారు,అనంతరం పశు విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధిక మాంస ఉత్పత్తికై తీసుకోవాల్సిన చర్యలు,మాంసం, పాలతో విలువ జోడింపు పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు, అనంతరం మరో అసిస్టెంట్ ప్రొఫె సర్ దిలీప్ గుప్తా చికెన్ పాటీస్, బాల్స్ తయారు చేసుకునే విధా నాన్ని చక్కగా వివరంచి వాడితో తయారు చేయించారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



తొండూరు, మేజర్‌న్యూస్ : శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం,అందులోనూ రెండవ సోమవారం కావడంతో మహిళలు విశేష పూజలు చేశారు. తొండూరు మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు,వ్రతాలు నిర్వహించారు. సూర్యోదయానికి ముందే పుణ్య స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వదిలారు. మహిళలు ఉపవాసంతో స్వామివారికి దీపారాధన చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి




లింగాల. మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి కోరారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతసదస్సు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. రూపే కార్డు సదుపాయం కూడా ఉందని, ఈ కార్డు ద్వారా లక్ష రూపాయల నుంచి 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు. ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఇలా ఎన్నో ఆకర్షణీయమైన పథకాలు ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల శ్రేయసే తమ బ్యాంకు ప్రధాన ఉద్దేశం అన్నారు.



## ప్రజాపరిష్కార వేదికకు వచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### కడప కార్పొరేషన్‌లో కమిషనర్ ఎం. మనోజ్ రెడ్డి




కడప, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప కార్పొరేషన్‌లో కమిషనర్ ఎం. మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో కడప నగర పాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ అర్జీలను స్వీకరించి, ప్రతి అర్జీపై సంబంధిత శాఖాధిపతులతో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రజా పరిష్కార వేదికలో మొత్తం 15 అర్జీలలు వచ్చాయిని వాటి పరిష్కారం కోసం ఆయా విభాగాల అధికారులకు బదలయించి పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం. మనోజ్ రెడ్డి గారు, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం గారు, డిప్యూటీ కమిషనర్ రాంబాబు గారు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం గారు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి గారు, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య మరియు విజయ భాస్కర్ గౌడ్ గారు, ఇతర నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం అబ్దుల్ కలాం

### వైఎస్సార్ సీపీ నేతలు రవి రెడ్డి, అంజాద్ భాషా



కడప అర్బన్, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి భారత రత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అందరికీ ఆదర్శమని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ భాషా, కమలాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలు అన్నారు సోమవారం నగరంలోని ఆపార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడారు అబ్దుల్ కలాం బాటలో అందరూ నడవాలని కోరారు ప్రతి ఒక్కరూ కలాం స్పూర్తి తో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, పులి సునీల్‌కుమార్, కార్పొరేటర్లు టిపి వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరీ, తులసమ్మ , మరియమ్మ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు,

## నేడు ఉల్లాస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: ఎంపిడిఓ



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వయోజన విద్యాశాఖ, ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నందు జరగనున్న ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో మహబూబ్ బీ, డీఆర్‌డిఏ ఏపీఎం కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, వివోఏలకు, వాలంటరీ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. సదరు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాలకు మండల పరిషత్ సిబ్బం ది డిఆర్డిఏ ఏపిఎం వారి సిబ్బంది పాల్గొనాలని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు.

# మానవత్వానికి మరో రూపమే

## జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్



ములకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మొల కలచెరువు మండలం వేపూరి కోటలో ఆదివారం రాత్రి సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైన వారు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు తున్న క్షతగాత్రులను పని నిమిత్తము అటువైపుగా వెళ్తున్న తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తులను గుర్తించి అతడు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి వెంటనే అతని కారులో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్య చికిత్స అందించి ముగ్గురి ప్రాణాలను కాపాడారు. ప్రమాదంలో గాయపడిన వారు పేటీఎం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మునిరాజు, లక్ష్మన్న, నీరజ్ సాయి వీరు ద్విచక్ర వాహనంలో ములకల చెరువు మండలంలోని వేపూరి కోటకు సొంత పనిపై వెళ్తుండగా పెట్రోల్ బంకు వద్ద ప్రమాదం జరగడంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమా దంలో గాయపడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వీరిని సకాలంలో స్పందించి వారి ప్రాణాలను కాపాడిన తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్‌ను ప్రజలు అభినందించారు

# పీలేరు ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ  స్వీకారం



పీలేరు మేజర్ న్యూస్  పీలేరు ఆర్యవైశ్య సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా  ఎన్నుకోవడం జరిగినది. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం లో  నూతన ఆర్యవైశ్య సంఘం  అధ్యక్షులుగా బలస వేణుగోపాల్, కార్యదర్శిగా రేవూరి సుధీర్  కోశాధికారిగా కేసర్లబాలసుబ్రమణ్యం,  జాయింట్ సెక్రటరీగా చింతలపల్లి రాజేష్ , ఉపాధ్యక్షులుగా పామిడి మల్లికార్జున గుప్తా 15  మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని పూర్వ ప్రెసిడెంట్ కూన సత్యం  అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది. ఆర్యవైశ్యులకు  ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సంఘము ముందుంటుందని, ఆలయ అభివృద్ధికి తోడ్పాటు చేస్తుందని పీలేరు గ్రామానికి ఆర్యవైశ్యులు  సహాయ సహకారాలు  అందిస్తామని త్రికరణ శుద్ధితో  శ్రీ వాసవి మాత పాదాల సాక్షిగాప్రమాణం చేసినారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని రామాపురంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం కావడం.. రెండవకార్తీక మాస సోమవారం పురస్కరించుకొని ఆలయంలో నోముల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వరుణ్ తెలిపారు.  పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్, తన కుటుంబ సభ్యులు భక్తి శర్దలతో భక్తులకు సౌకర్యాలు కల్పనతో పాటు స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు వరుణ్ ఆ మహా శివుడి లీలలను కథ రూపంలో చెప్పి భక్తులను అలరించాడు. ఇంతటి పూజలుజరుపుకుంటున్న గుడికి సరైన దారి లేకపోవడం భక్తులు శివాలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్ తమ బాధను వ్యక్తం చేశారు

# దేవాదాయ శాఖ భూములు కాపాడాలి



మొలకలచెరువు, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా ములకళ చెరువు మండలం గుడుపల్లి గ్రామం పూర్వం ఈశ్వరుని గుడి నిర్మించబడిన అక్కడ ఉన్నటువంటి కొంత భూమి ఈశ్వరుని మాన్యంగా ప్రకటించివున్నారు. ఇలాంటి సందర్భంలో కొంతమంది నిరుపేదలు ఇంటి స్థలాలు లేక కులాలు దేవుని మాన్యం నందు ఇంటి నిర్మాణం చేసుకున్నారు. వారి ఇంటి స్థలాలకు ప్రభుత్వం వారు ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగింది. ఈ దేవాదాయ శాఖ భూములు ఇతరులకు అమ్ము చూపుతూ లక్షలు దోచుకొంటూ పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పేదల మధ్యలో చిచ్చు పెడుతూ గొడవలు సృష్టిస్తూ ఇబ్బందులు కల్గిస్తున్నారు. గత ప్రభుత్వంలో  ఇలాంటి ఎన్నో ఇబ్బందులు సృష్టించారు. దీనిపై  స్పందిస్తూ ప్రజా సంఘాలు మద్దతుగా పేదల పక్షాన  ఎమ్మార్వో కు వినతి పత్రం ఇస్తూ అక్రమాలుచేసిన వారి పై ప్రభుత్వం వారు ఉన్నత అధికారులు కటిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లికార్జున. భారతియా అంబేద్కర్ సేన సంఘం మంత్రాల రమణ, వేమన్న తక్షణమే స్పందించి పేదలకు జరిగిన అన్యాయాన్ని కండిస్తూ ప్రభుత్వం అధికారులు వెంటనే వారిపై చేర్యలు తీసుకోవాలని, భారత కామ్యూనిస్ట్ పార్టీ కార్మికులు పట్ల జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తు, పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, చేపడుతాం అని ఆంజనప్ప డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రమణప్ప, చంద్ర, వెంకటరమణ, శ్రీనివాస్, రామచంద్ర, సుబ్బన్న,రమణమ్మ, పాపులమ్మ పాల్గొన్నారు.

# ఆస్తి కోసం మేనల్లుడిపై దాడి చేసిన మామ



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఆస్తికోసం మేనల్లుడిపై మామ కత్తితో దాడి చేసిన ఘటన మదనపల్లె మండలం లో శనివారం రాత్రి జరిగింది. సీటీఎం పంచాయతీ సోమల గడ్డకు చెందిన చాంద్ బేగం, ఆమె సోదరుడు బాబా ఇమామ్ ఖాసీంల మధ్య స్థల వివాదం ఉంది. చాంద్ బేగంకు భర్త లేదు. కుమారుడు షేక్ ఖలీల్ బాషా (28) ఉన్నాడు. ఇతని అడ్డు తొలగించుకుంటే ఆస్తి తనకు వస్తుందని ఆలోచించిన బాబా ఇమామ్ ఖాసీమ్ శనివారం రాత్రి తన స్నేహితుడితోపాటు కూర్చొని చరవాణిలో గేమ్ ఆడుకుంటున్న ఖలీల్ బాషాపై కత్తితో దాడి చేసి మెడపై పొడిచాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు, అతని స్నేహితుడు కేకలేయడంతో దాడి చేసిన వ్యక్తి అక్కడ నుండి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన యువకుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన ఖలీల్ బాషా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు విచారణ చేపట్టారు.

# మైనార్టీలలో విద్యా చైతన్యం ఉప్పొంగాలి

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా




మదనపల్లె, మేజర్‌న్యూస్ : మైనార్టీలలో విద్యా చైతన్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని తుమ్మవారి కళాక్షేత్రంలో జరిగిన మైనార్టీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. మైనార్టీలలో అక్షరాస్యతా శాతం తక్కువ ఉందని,వారు చదువులో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీల విద్యాభి వృద్ధికి,వారి సంక్షేమానికి పెద్దపేట వేస్తోందని కొనియాడారు. మైనార్టీలు తమకు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకొనిఅన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉర్దూ పాఠశాలలు, భాషాభి వృద్ధికి కృషి చేసిన వారికి వివిధ విభాగాల్లో అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ, న్యాయశాఖ మాత్యులు ఎన్.ఎం.డి. ఫారూఖ్, సత్య ప్రసాద్, ఎమ్మెల్యేలు నజీర్‌అహ్మద్, శ్రీనివాస రావు,మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ.షరీఫ్, మైనార్టీ  ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముష్తాక్ అహ్మద్,ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ, ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

## - ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగం కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు భవణ నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పిన హామీ మేరకు కోటి రూపాయలు ఆయన సొంత నిధులు జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు గాలి చంద్ర,సలీం బాషాలు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు నేటికీ ప్రభుత్వం ఏర్పడి 5 మాసాలు కావస్తున్నా నేటికీ భవణ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీపై మాట్లాడలేదని,ఇంతవరకు అనేకసార్లు జరిగిన మంత్రివర్గ సమావేశాలలో నిర్మాణ రంగం కార్మికులపై ఏమాత్రం చర్చ కూడా జరపలేదని ఆరోపించారు. సోమవారం నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో నిర్మాణ కార్మికులపై చర్చించి సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లాడిప్యూటీ సిఎం పవణ్ కళ్యాణ్ కోటి రూపాయలు బోర్డులో జమ చేయాలి  కోశాధికారి హుస్సేన్,వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, గఫూర్, బాలకృష్ణ, రమేష్, శంకర, మహమ్మద్ హుస్సేన్, నరసింహా, రమణ, భీమయ్య, నాగేంద్ర, రంగన్న, పవణ్ పాల్గొన్నారు.

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ వెల్లడి




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం కోసమే కులాల మధ్య వర్గీకరణ చిచ్చుపెడుతోందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థాగతంగా  బిజెపి నిర్మాణం కోసమే  పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలతో అన్నివర్గాలను సంతృప్తి పరిచేలా ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. దేశంలో కుల వర్గీకరణపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన గ్యారెంటీలను వెనక్కి తీసుకోవడానికి వర్గీకరణ పేరుతో కొత్త నాటకానికి తెరతీసిందని విమర్శించారు. బిజెపి పార్టీకి స్పష్టమైన ఎజెండా ఉందన్నారు. ప్రభుత్వం వద్ద అన్ని వర్గాలకు సంబంధించిన జనగణన లెక్కలు ఉన్నాయన్నారు. 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీల అభ్యున్నతికి ఏం చేసిందని నిలదీశారు. ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి  మాత్రమే కులగణన తెరపైకి తీసుకొచ్చిందని నిప్పులు చేరిగారు. ఈ కార్యక్రమంలో  జిల్లా ఓబీసీ అధ్యక్షులు రేపన శివప్రసాద్,బిజెపి అసెంబ్లీ కార్యదర్శి భగవాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, డి.ఎన్.టి రాష్ట్ర కన్వీనర్ ఆరబోలు చంద్రశేఖర్,ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు బండి ఆనంద్,పులి నరేందర్ రెడ్డి,రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్,మఠం కిరణ్ కుమార్ మరియు కార్యకర్తలు  పాల్గొన్నారు.

# క్రిష్ణంపల్లిలో కార్తీక వనభోజనం






పుల్లంపేట, మేజర్‌న్యూస్ పుల్లంపేట మండలం, టీ.కమ్మపల్లి పంచాయతీలోని కృష్ణంపల్లి గ్రామస్తులు ఎస్ఎంసి సభ్యుల సహకారంతో పుల్లంగేరు సమీపంలో కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సి.వి.రమణ మూర్తి సహోపాధ్యాయులు ఎన్.విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఈ కార్యక్రమం గ్రామస్తులందరూ కలసికట్టుగా ఐకమత్యంతో నిర్వహించడం, అందరినీ ఆహ్వానించడం చాలా సంతోషమైనటువంటి విషయం గా చెప్పడం జరిగింది. కార్తీకమాసంలో ఇటువంటి దైవ సంబంధితమైన కార్యక్రమాలు నిర్వహించి అందరూ కలసి మెలసి సహపంక్తి భోజనాలు చేయడం చాలా మంచిదని మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజుగారు మరియు తిరుమల రావు గారు చెప్పడం జరిగింది. ఈ విధంగా గ్రామస్తులు మరియు అనంతంపల్లి కాంప్లెక్స్‌లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒకచోట భోజనం చేయడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో కార్తీకమాసం దామోదర దీపోత్సవం



పీలేరు మేజర్‌న్యూస్ కార్తీక మాసం సందర్భంగా పీలేరులోని షకూర్ థియేటర్ దగ్గర్లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక గుడి లోపల ఉన్న హరే కృష్ణ సంకీర్తన మందిర్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీ వేంకటేశ దాస్ చే శ్రీమతి నాగలక్ష్మి భారతనాట్యం డాన్సర్ శ్రీ వారాహీ నృత్యాలయం నందు నవంబర్ 10, ఆదివారం సాయంత్రం తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ప్రభుజిలు హరినామ జపము, సంకీర్తనలు, భగవద్గీత పారాయణం, ప్రవచనాలు, కార్తీక దామోదర దీపోత్సవం జరిపించారు, అనంతరం అన్నదాన కార్యక్రమంకూడా ఘనంగా జరిగింది. ఈ వేడుకలో చాలా మంది భక్తులు, పిల్లలు కృష్ణ, గోపికల వేశాధారణలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేసారని ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.

# నాయని గిరిధర్‌కు అరుదైన గౌరవం

## ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకంలో చోటు




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటకు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు నాయిని గిరిధర్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రముఖ రచయిత కళాసాగర్ యల్లపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అత్యద్భుత ప్రతిభావంతులైన వివిధ రంగాలలోని కళాకారులను గుర్తించి "ఆర్ట్ ఆఫ్ ఏపీ" అనే పుస్తకాన్ని రచించి ఆదివారం విజయవాడలోని భవానిపురం, హరిత బెర్మ్ పార్క్ కాన్ఫరెన్స్ హాల్ నందు అతిరథ, మహారథుల సమక్షంలో పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సివి రాజు, గిరిజన గీత శిల్పి ఆర్ట్‌ఆఫ్‌ఏపీ ఎడిటోరియల్ బోర్డు సభ్యులు బొండా జగన్మోహన్రావు, విశాఖ ఏయు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ ఆర్ట్స్ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ వి.రమేష్, కవి గంటేడ గౌరునారాయణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని కళాకారులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక కాబడిన 300 మంది కళాకారులలో అన్నమయ్య జిల్లా నుంచి నాయిని గిరిధర్ ఉండటం రాజంపేట ప్రాంతానికే గర్వకారణమని, ఆయన భవిష్యత్తులో మరిన్ని అరుదైన రికార్డులు నెలకొల్పి ఈ దేశానికి, ఈ ప్రాంతానికి వన్నెతెవాలని రాజంపేట వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్మశాన భూమి స్వాధీనం



పుల్లంపేట, మేజర్‌న్యూస్ అప్పయ్య రాజుపేట పెరివరము గ్రామం సర్వేనెంబర్ 426లో కబ్జాకు గురైన 78 సెంట్లు స్మశాన భూమిని విఆర్ఓ మల్లికార్జున, ఆర్ఐ, పుల్లంపేట మండల సర్వేయర్ సర్వే చేసి తిరిగి స్వాధీనం చేసుకుని గ్రామస్తులకు అప్పగించడం జరిగినది. స్మశానభూమి సర్వేకు స్వాధీనం చేసుకోవడానికి సహకరించిన ఏఎం లీగల్ సర్వీసు అడ్వకేట్ మనోహర్ రెడ్డి అరుణ్ కుమార్ రాజుకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ అనపాల చంద్ర, ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తాక్, బాలాజీ, శివ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

# పాఠశాల వంటశాలకు తాత్కాలిక మరమ్మతులు

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన




చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాలోని అతి ముఖ్యమైన పాఠశాలకు గుర్తింపు పొందిన విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు సూర్య దినపత్రికలో జిల్లా పరిషత్ పాఠశాలలో సమస్యల గురించి ఇటీవల వార్త ప్రచురితమైనది తక్షణమే స్పందించిన అధికారులు పాఠశాలలోని వంటశాలకు తాత్కాలిక మరమ్మతులు చేశారు సూర్య దినపత్రిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ముందంజలో ఉందని ప్రజలు కొనియాడారు అలాగే తక్షణమే స్పందించిన అధికారులకు కూడా పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రాజంపేట క్రీడాకారులు





రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ ఈనెల 8, 9,10వ తేదీలలో నంద్యాలలో జరిగిన అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా జట్టు నుంచి ప్రతిభ కనబరిచి రాజంపేటకు చెందిన క్రీడాకారులు బావుద్దీన్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.భానుచందు, సోనియా ఫెడరేషన్ ప్రాబబుల్స్ లో చోటు సాధించినట్లు ఉమ్మడి వైయస్సార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.కృష్ణమూర్తి, జీ.వెంకటరమణలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ సోనియా రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశారని, ఫెడరేషన్ ప్రాబ్లమ్స్ లో చోటు సాధించడంతో ప్రధాన ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

# నిఖా వేడుకలకు హాజరైన ముక్కా వరలక్ష్మి



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో చెన్నరాజుపోడు బీసీ కాలనీ గ్రామస్తులు సుంకేసుల రెడ్డి భాష, సుభాన్బి ఆహ్వానం మేరకు వారి కుమారుడు మహమ్మద్ వెడ్స్ నూర్ ఏ చష్మి నీఖా మహోత్సవ వేడుకలులో అన్నమయ్య అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించారు.

# జగన్‌తో ఎమ్మెల్యే ఆకేపాటి భేటీ



రాజంపేటమేజర్ న్యూస్: మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన ఆయన, జగన్‌తో పలు రాజకీయ అంశాలు చర్చించారు. స్వర్గీయ ఆకేపాటి గోపాల్‌రెడ్డి కుమారులు టిడిపి వైపు మొగ్గు చూపుతుండడం, ఆ విషయాన్ని జగన్ అడిగి తెలుసుకున్నారు.

# వైసిపి కార్యకర్తలారా ఖబడ్దార్

(మొదటి పేజీ తరువాయి)

ఉపేక్షించేది లేదని, అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే నాయకులకు కూడా అతి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని, టిడిపి పార్టీ కార్యకర్తల కష్టంతో నడుస్తున్న పార్టీ అని, ఇలాంటి కోవర్టుల వలన కార్యకర్తల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజంపేట నియోజకవర్గంలో పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారు, ఎవరు కష్టపడకుండా ప్రజల్లోకి వచ్చారు, ఎవరు వైసీపీ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనేది ప్రజలం దరికీ తెలుసు అని, బాధపడ్డ కార్యకర్తలకు వైసీపీ నాయకుల దౌర్జన్యాలు గుర్తుకు వస్తున్నాయని, మరి వారితో ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత పవిత్ర బంధాన్ని నడుపుతున్న నాయకులకు ఇవేమీ గుర్తుకు రావని, ఇలాంటి చర్యలకు పాల్పడానికి సదరు వ్యక్తులకు కొంచమైనా సిగ్గు ఉండాలని వారు తెలియజేశారు. ఇలాగే వ్యవహరిస్తే కార్యకర్తల చేతిలో కోవర్టుకు బడిత పూజ తప్పదని, ఇలా వచ్చి అలా వెళ్లే నాయకులు గతంలో కూడా టిడిపిలో వచ్చి వెళ్లారని, టిడిపి ముసుగులో వైసీపీ సేవలు చేస్తున్న నాయకులకు అతి త్వరలోనే తగిన శాస్తి జరుగుతుందని వారు తెలియజేశారు.

**అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తాం**

రాజంపేటలో కొందరు టిడిపి నాయకులు పార్టీని నాశనం చేసేందుకు వైసిపి వారి డైరెక్షన్లో పనిచేస్తున్నారని, ఇప్పటికే వారి కనుసన్నల్లో నడుస్తూ పార్టీని, కార్యకర్తలను వైసీపీకి తాకట్టు పెట్టే పనిని మొదలు పెట్టారని, ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా కార్యక్రమాల రూపొందిస్తున్నామని టిడిపి నాయ కులు కోవూరు సుబ్రహ్మణ్యంనాయుడు, అబూబకర్ తెలియ జేశారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చమర్తిసురేష్ రాజుపై కొందరు కోవర్టులు చేస్తున్న ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఆరోపణలు చేయడం చేతకానీ వాళ్ళు చేసే పనులని, ఆరోపణలు నిజం చేయడం మగాళ్లు చేసే పని అని, మరి ఆరోపణ చేసిన వాళ్లు ఎవరో నిరూపించుకోవాలని, ఒకవేళ నిరూపించుకో లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. వైసిపితో లోపాయికారి ఒప్పం దాలు కుదుర్చుకున్నది ఎవరో బహిరంగంగానే ఫోటోలతో సహా బయటపడుతున్నాయని, మరి నిజంగా కష్టపడిన వారు అయితే ఎందుకు వైసిపి వారి ద్వారా టిడిపి వారికి ఆహ్వానాలు పంపుతున్నారో చెప్పాలని వారు ప్రశ్నించారు. రెండురోజులు సమయం ఇస్తున్నా మని ఆరోపణలు నిరూపించకపోతే మరొకమారు మీడియా ద్వారానే పసుపు కండువాలు వేసుకొని బులుగు నీళ్లు తాగుతున్న కోవర్టుల భరతం పడతామని వారు హెచ్చరించారు.

# వేపరాల హైస్కూల్ నందు కిశోర బాలికల వికాస కార్యక్రమం



జమ్మలమడుగు రూరల్, మెజర్న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం లో భాగంగా వేపరాల జడ్పీ హై స్కూల్ యందు విద్యార్థులకి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మంచి స్పర్శ చెడు స్పర్శ, బాలలకు సంబంధించిన చట్టాలతో పాటు మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్న సేవల గురించి అవగాహన ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి దేవి మాట్లాడుతూ పిల్లలు కౌమర దశలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు సత్ప్రవర్తనతో ఉండాలని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లల కోసం బాలల నాయక్ చట్టం ఉందని, పిల్లలు అనేక రకాల సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని అటువంటి వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ సమాజంలో జరుగుతున్న పరిస్థితులు పట్ల అవగాహనతో మెలగాలని పిల్లలు ఆపద సమయంలో 109 ద్వారా సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఓబయ్య మాట్లాడుతూ పిల్లలు సత్ప్రవర్తన మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా చదువు శ్రద్ధ ఊహించాలని అప్పుడే ఉన్నత భవిష్యత్తును అధిరోహిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సునీత గారు ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌస్య బేగం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# 13న గ్రామ పంచాయతిల అభివృద్ధి ప్రణాలిక పై శిక్షణ

రాజుపాళెం,మేజర్న్యూస్: ఈనెల 13వ తేదీన బుధవారం మండల పరిషత్తు సభ భవనంలో గ్రామపంచాయతి,మండల పరిషత్తు అభివృద్ధి ప్రణాలికపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు 2025- 26 ఏడాదికి గాను అభివృద్ధి ప్రణాలికను రూపొందించడం కోసంఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గ్రామపంచాయతి సర్పంచులు కార్యదర్శులు సంబంధిత మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు గ్రామపంచాయతిల అభివృద్ధి ప్రణాలిక ఏ విధంగా తయారు చేయాలనే దానిపై శిక్షణలో తెలపడం జరుగుతుంది అన్నారు

# అరబిందో నిర్లక్ష్యం.. కిడ్నీ బాధితుల పాలిట శాపం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**



వేంపల్లె, మేజర్న్యూస్: వైద్య ఆరోగ్య శాఖలో నాలుగు రోజుల క్రితం వరకు డయాలసిస్ బాధితులకు సేవలందించిన 108 వాహనాలు డయాలసిస్ రోగులకు తీసుకు వెళ్లేందుకు అనుమతులు లేవనడం దారుణమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ కాలం తీరిన మందులు ఏవైనా ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ రోగులకు పెన్షన్ తో పాటు విశేషమైన సేవలు అందిస్తుంటే అరబిందో ఫౌండేషన్ వారు సేవ చేస్తామని చెప్పి కిడ్నీ రోగుల పట్ల దయలేకుండా రవాణా సౌకర్యం కల్పించకుండా పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ రోగులపై దృష్టి సారించి రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతుసుమన్, టీడీపీ నాయకుడు రామచంద్ర, జనసేన నాయకులు మల్లికార్జున, మహేష్‌లు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**ఎంఈఓ నాగ స్వర్ణలత**




ఖాజీపేట, మేజర్న్యూస్: ఖాజీపేట మండలం అప్పనపల్లి గ్రామంలో పద్మ మహిళామండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ నాగ స్వర్ణలత హాజరయ్యారు. ఎంఈఓ నాగ స్వర్ణలత మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి వృద్ధి లోకి రావాలని అన్నారు . క్రమశిక్షణతో కూడిన విద్యని అలవరచుకోవాలని పిలుపు నిచ్చారు.గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతి కోసం పద్మ మహిళ మండలి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పద్మ మహిళామండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ, పట్టుదలలను అవలంబించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. తదనంతరం ఉన్నత పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు పద్మ మహిళా మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు ఎంఈఓ చేతులమీదుగా ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్య నాగరాజు,ప్రధాన ఉపాధ్యాయుడు రవి బాబు, పద్మ మహిళా మండలి ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, రహిమాన్, మీ కోసం విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన



వల్లూరు, మేజర్న్యూస్ : ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు వల్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగంకి సంబంధించి సోషల్ వర్కర్ వై విజయ కుమారి పిల్లలకు బాల్య వివాహాల వల్ల కలిగే పరిణామాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్1098 గురించి మరియు స్మార్ట్ ఫోన్ వాడుక గురించి వివరించడం జరిగింది, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి పిల్లలకు చట్టాల గురించి అవగాహన కల్పించారు, సూపర్వైజర్ ఆర్ రాసమ్మ విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ నసీం మునిష మహిళా పోలీస్ తదితరులు పాల్గొనడం జరిగినది..

# నేడు ఉల్లాస్ కార్యక్రమం పై శిక్షణ

**ఎంపీడీవో జ్యోతి**

కమలాపురం మేజర్ న్యూస్ : నేడు మండల పరిషత్తు కార్యాలయం నందు మంగళవారం ఉదయం 10.00 గంటలకు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు ఉల్లాస్ అనే కార్యక్రమం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు సోమవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నిరక్షరాశులను అక్షరాసులుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి వర్కర్స్ ఎస్‌హెచ్‌జి సభ్యులు 180 రోజులు ప్రోగ్రాం ఉండేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు అంగన్వాడి కార్యకర్త గానీ డ్వాక్రా సభ్యులు గానీ ప్రతి రోజు సాయంకాలం రెండు గంటలు అంగన్వాడి సెంటర్ లో స్వచ్ఛందంగా చదువు రాని మరియు మధ్యలో చదువు ఆపేసిన వారికి చదువు చెప్పే కార్యక్రమం ఉంటుందన్నారు ఇందులో 15 సంవత్సరాల పై బడిన వారి నుండి వయస్సు తో సంబంధం లేకుండా వయోజన విద్యా శాఖ వారు నిర్వహిస్తున్నారు. దీని పై ఒక రోజు అవగాహనా కార్యక్రమం మండల పరిషత్తు కార్యాలయం నందు నిర్వహించబడుతుంది.రిసోర్స్ పర్సన్ శిక్షణ ఇచ్చేందుకు తెలుగు ఏపీఎం గంగాధర్ ఎంపీడీవో శిక్షణ కార్యక్రమం ఇస్తారని ఆమె తెలిపారు.

# అసెంబ్లీ సమావేశాలు బహిష్కరించడం.. అవివేకం

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్న్యూస్: అసెంబ్లీ సమావేశాలను వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు బహిష్కరించడం అవివేకం, అజ్ఞానం, మూర్ఖత్వమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని అవమాన పర్చడమే అవుతుందన్నారు. వైకాపా పునరాలోచించి, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని సూచించారు. లేకుంటే శాసన సభ్యత్వాలకు రాజీనామా చేయాలని అన్నారు.

**పయ్యావుల బడ్జెట్ పిట్టలదొర ప్రసంగం..**

రాష్ట్ర ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం పిట్టలదొర ప్రసంగాన్ని మించిపోయిందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి 6 నెలలు వచ్చిన ఆదాయం రూ.68 వేల కోట్లు. మిగతా 6 నెలల్లో రూ.80 వేల కోట్లు రావచ్చున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.94 లక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. మిగతా రూ.1.46 లక్షల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయని.. అప్పు చేస్తారా? అని ప్రశ్నించారు. అంత అప్పు చేసేందుకు నిభందనలు ఒప్పు కోవని, మరి ఎలా ఖర్చు చేస్తారన్నారు. ఈ బడ్జెట్‌కు విశ్వసనీయత లేదన్నారు.

# పార్నపల్లి గ్రామంలో భూముల తగాదాలపై ఘర్షణ



లింగాల, మేజర్న్యూస్ : లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో అన్న తమ్ముళ్ల భూతగాదాలపై ఘర్షణ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆరు నెలల క్రితం బోనాసి రామ సుబ్బులు, కొడుకు బాబు, వారువారి పొలంలో అరటి మొక్కలు నాటుకోగా అరటి మొక్కలకు నెల వయసు సమయంలో అదే గ్రామానికి చెందిన వారి తోడుకోడలైన బోనాసి సరస్వతి, అల్లుడు శ్రీను వీరు వారి సొంత ట్రాక్టర్ డోజర్ తో బోనాసి బాబు అరటి మొక్కలు నూకి వేశాడు బోనాసి బాబు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా ఆ పాత కక్షలు వల్ల సోమవారం ఉదయం 8:30 గంటలకు బాబు తన కొడుకును స్కూలు దగ్గరకు తీసుకు వెళుతుండగా బోనాసి సరస్వతి, మరియు వారి అల్లుడు శీను ఇరువురు కలిసి బోనాసి రామ సుబ్బులు, మరియు తన కొడుకుబాబు మీద కొడవళ్లతో దాడి చేసి బోనాసి రామసుబ్బమ్మ తలపైన కొడవలితో నరకగా అనంతరం బాబు పై దాడి చేసి రెండు కాళ్లకు నరికారని గ్రామస్తులు తెలిపారు. బోనాసి సరస్వతి, వారి అల్లుడు శీను పై కేసు నమోదు కేసు నమోదు చేశామని ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. రామసుబ్బమ్మ ను, కొడుకు బాబును పులివెందుల హాస్పిటల్‌కు తరలించామన్నారు.

# పుణ్య ప్రదం కార్తిక మాసం



బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : పుణ్య ప్రదాలైన మాసాల్లో కార్తిక మాసం ప్రతేక విశిష్ఠతకు ఆలవాలం.శివ కేశవులకు ప్రియమైన మాసం కార్తిక మాసం.సర్వ శుభాలు కలగాలంటే కార్తీక సోమవార వ్రతం చేయాలి అన్నారు చాపాడు వెలకట సుబ్బారెడ్డి తితిదే మనగుడి కార్తిక వారోత్సవాలలో భాగంగా కడప జిల్లా బ్రహ్మం గారి మఠంలోని శ్రీఈశ్వరీదేవి మఠం ఆలయ ప్రాంగణంలో సోమవారవ్రత ప్రాశస్త్యం అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ భక్తి శ్రద్ధలతో హరిహరులను ఆరాధిస్తే సమస్త శుభ ఫలాలు సిద్ధిస్తాయి అన్నారు.ఉమామహేశ్వరుల ప్రీత్యర్థం కార్తిక సోమవార వ్రతం చేస్తారు. ఇది మహత్తర ప్రయోజనం ఇస్తుంది.ముత్తైదువులకు అఖండ సౌభాగ్యాన్ని ఇస్తుందని అన్నారు షోడేశ సోమవార వ్రతం,కోటి సోమవారవ్రతం దీరా ఫలితం పొందుతారు.ఈ కార్యక్రమం తితిదే ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్,చెన్న ఈశ్వరెడ్డి, శేషయ్య, నారాయణస్వామి, రామిరెడ్డి,ఉమాపతి,భాస్కరరెడ్డి, సురేష్,అధిక సంఖ్యల ముహిళలు భక్తులు పాల్గొన్నారు.

# భావన టౌన్షిప్ అక్రమాలపై విచారణ జరిపించండి

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : భావన టౌన్షిప్‌లో జరిగిన అక్ర మాలను వెలికి తీయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి కోరారు. సోమవారం చింతకొమ్మదిన్నె తాసిల్దార్‌ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె పరిధి ఊటుకూరు మూలవంక నందు భావన టౌన్ షిప్ పేరుతో 692/1ఏ,1బి, 2. 718/2, 719/1,3, 720/1,2 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని బుద్దా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు దొంగ రికార్డులు సృష్టించారని, బుకారియా ఎడ్యు కేషన్ సొసైటీ వారికి భూమి ఎలా వచ్చిందో, ఎవరిచ్చారో ఎప్పుడు కొన్నారో తెలపాలని కోరారు.గత ప్రభుత్వంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో అధికార అండతో వీరి కార్య కలాపాలు జోరుగా సాగేవని,ఖాళీగా ఉన్న స్థలాలను ఎక్స్ మిలిటరీ వారి పేరుతో వీరే నమోదు చేసి, తర్వాత ఫలానా భూమి ఎవరి పేరు తో ఉందో తెలపాలంటూ! ఆర్టీఐ చట్టాలను ఉపయోగించుకుని, వారి దగ్గర నుం డి వీరు కొన్నట్టు పత్రాలను సృష్టించారని ఆయన ఆధారాలతో ఆరోపించారు. భావన టౌన్షిప్ అక్రమాలపై విచారణ జరిపించాలని, టిడిపి అధికారంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి పరిరక్షిస్తుందని, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, భావన టౌన్షిప్ అక్రమాలపై ప్రత్యేక కమిటీతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో ఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బూల్ భాష, చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్, నగర కమిటీ సభ్యులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దత్తత కార్యక్రమం




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" వారు గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా 'సమతుల్యమైన ఆహారం మరియు రోజువారీ జీవితంలో దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం' కళాశాల దత్తత గ్రామం అయిన బ్రాహ్మణపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల గ్రామ దత్తత కార్య క్రమ చైర్మన్ డాక్టర్ ఎమ్. కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కళాశాల విద్యా ర్థులు, అధ్యాపకులు ఈ సందర్భంగా సమతుల్యమైన ఆహారం తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలను యువతకు, గ్రామస్థులకు వివరించి, గ్రామస్థులకు కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గౌరీదేవి కార్తీక మహోత్సవాలు ప్రారంభం



వేంపల్లె,మేజర్‌న్యూస్: స్థానిక బలిజ సంఘం వీధిలో వెల సిన శ్రీగౌరీదేవి కార్తీక మహో త్సవాలు ప్రారంభమైనట్లు అధ్య క్షులు ఎన్.కుళాయప్ప, కె.చంద్ర శేఖర్ లు తెలిపారు. ఉదయం 10 గంటలకు అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన, గౌరీదేవి అమ్మవారి పశుపు ప్రతిమను తయారుచేసి పూజలు చేశారు. అలాగే ప్రత్యేకంగా అలం కరించి అభిషేకాలు కుంకుమా ర్చనలు తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారుల పూజలు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారు రాత్రి రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. అలాగే రాత్రి 9 గంటలకు కవి డాన్స్ మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో మ్యూజికల్ షో మరియు నృత్య ప్రదర్శన అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రెడ్డయ్య, రంగయ్య, ఉపాధ్యక్షులు రామచంద్ర, ఎదాల రామా, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలు, నిర్వాహకులు రాజారాం, లక్ష్మీనారా యణ, జగన్మోహన్, నామాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువ ఉత్సవ్ గోడపత్రాల ఆవిష్కరణ

### ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి




మైదుకూరు, మేజర్‌న్యూస్ : జిల్లాస్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర మైదుకూరు అధికారి శివశంకర్, కళాశాల సిబ్బంది విద్యార్థులచే గోడపత్రాలను ఆవిష్కరించారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయం కడప నందు నవంబర్ 16వ తేదీన జరిగే యువ ఉత్సవ్ ఇండియా ఏ 2047 అనే అంశంపై పెయింటింగ్, కవిత్వము, మొబైల్ ఫోటోగ్రఫీ, డిక్లేమషిన్ విభాగాలలో వ్యక్తిగత పోటీలు మరియు కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్, సైన్స్ ఎగ్జిబిషన్ మేళా పోటీలలో గ్రూప్ మరియు వ్యక్తిగత పోటీలు ఉంటాయని ఈ పోటీలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి పంపబడును. గెలుపొందిన విజేతలకి ప్రథమ ద్వితీయ తృతీయ నగదు బహుమతులు ఉంటాయి అని కావున మైదుకూరు పట్ట ణ పరిసర ప్రాంత యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూ పించు కోవాలని సూచించారు. మైదుకూరులో గల వివిధ డిగ్రీ పాలిటె క్నిక్ ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ




కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్ :కడప నగరంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం "జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం" పై జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారి అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులకు డాక్టర్ వరుణ్ ధర్మన్ ఎస్ ఎమ్ ఓ, డబ్ల్యూ హెచ్ ఓ కన్సల్టెంట్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమను బలోపేతం చేయవలెనని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు స్టార్ట్ చేసిన సమయం నుండి లబ్ధిదారులకు అందేవరకు సరిమైన ఉష్ణోగ్రత ఉండేట ట్లు చూడాలని, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం పై సూక్ష్మ కార్యాచ రణ ప్రణాళిక రూపొందించాలని వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన సమ యంలో టీకాల వలన దుష్పరిమాణాలు ఏమైనా వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రిపోర్టింగ్ విషయాలపై వివరించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ గారు పుట్టినప్పుడు నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రతి బిడ్డకు అందవలసిన టీకాలు సరి మైన సమయంలో, సరిమైన మోతాదులో సరిమైన పద్ధతిలో అందిం చాలని ఏ ఒక్క బిడ్డకు మిస్ చేయకూడదని తెలిపారు. డాక్టర్ నాగరాజు డిఎమ్ హెచ్ ఓ 100శాతం వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు ఎక్కడ ఏ సమయంలో వేస్తున్నామనే విషయంపై మరియు ఏ జబ్బు రాకుండా ఏ టీకా వేస్తున్నారనే విషయంపై మరియు ప్రజలకు ఆశాల ద్వారా, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం లో అవగాహన పెంపొందించాలని అప్పుడే ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తామని ఆరోగ్యవంతమైన పిల్లలు సమాజమునకు ఇవ్వగలమని దీనికి మీరందరూ ప్రయత్నం చేయవలెనని తెలిపారు. రేపటి రోజు కూడా ఇదే కార్యక్రమం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు ప్రాథమిక పట్టణ వైద్యఅధికారులు పాల్గొన్నారు.

# ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ పెద్ద ఓబన్న



తొండూరు, మేజర్‌న్యూస్ : ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జర గకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై పెద్ద ఓబన్న పేర్కొన్నారు. సోమవారం విలేక రులతో మాట్లాడుతూ దొంగతనాలు జరుగ కుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. దీంతో పాటు ప్రజలు సహకరించి పోలీసులు ఎస్ఐ సూచించిన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. డబ్బు, విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్లకూడదని సూచించారు. రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దని ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు. పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని హెచ్చరిం చారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళ లు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దన్నారు. ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొత్తవారి కదలి కలపై, అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహక రించాలని కోరారు. బయటికెళ్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల పంచాయతీలోని దమ్మనపల్లి ఎస్సి కాలనీలో గత కొన్ని సంవత్సరాలు నుండి సమస్య నెలకొని ఉంది. ఈ సమస్యను గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్య పరిష్కరించేలా స్థానిక మండల వైస్ ఎంపీపీ సీఎం భాషను ఆదేశించారు. తక్షణం ఆ సమస్య పై దృష్టి పెట్టి స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు.మండల నిధుల ద్వారా ఆయన దగ్గరుండి ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యేటట్లుగా కుళాయిలు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆ కాలనీవాసులు కరెంటు స్తంభాలు చాలా పురాతనమైనవని, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ వారితో మాట్లాడి వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు..పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను జగనన్న ప్రభుత్వం హయాంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి. భాష, రాజశేఖర్, రంగ సముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు గురప్ప, ఇషాక్, వెంకటేశ్వర్లు, మహబూబ్ పీర, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ పార్టీ సీరియల్ నాయకులు శివయ్య, సీతారాం రెడ్డి, బాలుడు, తులసి సురేష్ ,యువ నాయకుడు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవీడు విఆర్ఓపై చర్యలు తీసుకోవాలి

## స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతు



వీరబల్లె, మేజర్‌న్యూస్ : వీరబల్లె మండలం పెద్దివీడు విఆర్వో కవితపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరికి మట్లి గ్రామం పుల్లంరాజుగారిపల్లెకు చెందిన రెడ్డయ్య రాజు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రెడ్డయ్య రాజు మీడియాతో మాట్లాడుతూ మట్లి గ్రామంలో సర్వే నెంబరు 448లో సుమారు 7 ఎకరాల భూమి మా తాత ముత్తాతల నుంచి మా అనుభవంలో ఉన్నదని తెలిపారు. ఆ భూమిలో ప్రతి ఏటా ఉలవలు వేస్తున్నామని తెలిపారు. సంవత్సరం కిందట పెద్దివీడు విఆర్వో కవిత సర్వే నెం 448లో 2ఎకరాలను నడవలేని స్థితిలో ఉన్న తన అత్త అయిన సీతమ్మ పేరుతో పట్టా ఇప్పించి ఆన్లైన్ కూడా చేసిందన్నారు. ఇంత వరకు ఈ విషయం నాకు తెలియదన్నారు. ప్రస్తుతం ఆ భూమిలో ఉలవ పంట వేసినా కూడా దౌర్జన్యంగా పంటను దున్నివేశారని తెలిపారు. మేము అడ్డుపడగా ఈ భూమి మాకు పట్టా ఇచ్చారని దౌర్జన్యం చేసి గోడవలకు దిగుతున్నారని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రావణికు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదన్నారు. విఆర్వో కవిత తన అత్త మామలకు వేరు వేరుగా రేషన్ కార్డులను చేయించి ఫించన్ వచ్చే విధంగా చేసిందన్నారు. ఈ విధంగా విఆర్వో అధికార దుర్వినియోగం చేస్తున్నరని తెలిపారు. కావున కలెక్టర్ విచారించి మా అనుభవంలో ఉన్న భూమిని మా అనుభవంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిల్లల సంరక్షణ ప్రతి తల్లి భాధ్యత : డా:చంద్రశేఖర్



కేవి పల్లిమేజర్ న్యూస్ శిశువు సర్వతోముఖాభివృద్ధి సాధించాలం టే ఆరు నెలల వరకు తల్లిపాలతో పాటు, నిర్దేశించి ప్రత్యేక ఆరోగ్య సేవలు అవ సరమని, ఇది తల్లితో పాటు కుటుంబ సభ్యులు బాధ్యత అని, తలుపుల పి.హెచ్.సి వైద్యాధి కారి డాక్టర్ చంద్రశేఖర్ తల్లులకు తెలిపారు. సోమవారం ముడుపుల వేముల పంచాయతీ దిగువ ఎల్లంపల్లి గ్రామలోని శిశువులను పరీ క్షించి, తల్లులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పిల్లలకి వ్యాధి నిరోధక టీకా లు, అరునెలల వరకు కమ్మని అమ్మపాలు,పరిసరాల పరిశుభ్రత, వ్యాధి గ్రస్తుల నుండి చిన్నారులను దూరంగా ఉంచడం, పొగ, చలి,నుండి పూర్తి రక్షణ కల్పిం చాలని అందుకు తల్లి కుటుంబ సభ్యులు పూర్తి బాధ్య తీసుకోవాలని చంద్ర శేఖర్ తల్లులకు ఆదేశించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎం వసుందర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళవాయిపల్లిలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ పుల్లంపేట మండలం దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జన్మదినమైన విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ మౌలానా అబుల్‌కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమంను సమర్ధించి 1920లో భారత జాతీయ ఉద్యమంలో ప్రవేశించినాడు అని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లిస్వతంత్ర భారతదేశం లో మొదటి విద్యాశాఖ మంత్రిగా 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో సేవలందించారు. అబుల్ కలాం ఆజాద్‌కి మరణానంతరం 1992లో భారతదేశం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది అని, ఆయన చేసిన విద్యా సేవలకు గుర్తుగా ఆయన జన్మ దినాన్ని విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లి ఖార్జున, ఈశ్వరమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు,అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

## - మదనపల్లె వైసిపి ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలపైన బనాయిస్తున్న అక్రమ కేసులు,అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని మదనపల్లె వైసిపి ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. అక్రమ అరెస్టు గురై మదనపల్లె సబ్‌జైలులో ఉన్న పుంగనూరు నాయకులు, హాజ్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్.ఖాదర్‌ను వైకాపా నాయకులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో వైసిపి నాయకులు,కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరన్నారు. నాయకులుకార్యకర్తలకు వైసీపీ,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని భరోసానిచ్చారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసి కక్షసాధింపు ధోరణితోనే పాలన సాగిస్తోందని విమర్శించారు. అకారణంగా వైసీపీ నాయకులు,కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి సంకేతం కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి విధానాలను విడనాడి,సూపర్ సిక్స్ పథకాల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు అన్నమయ్య జిల్లా వర్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, వైయస్సార్ కాంగ్రెస్ యువనాయకులు ఇర్ఫాన్, మహేష్‌బాబు, హబీబ్, మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేయుటకు ఒక్కరోజు శిక్షణ

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు 2025 -26 ఆర్థిక సంవత్సరానికిగాను గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లానింగ్ తయారు చేయుటకు జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు ఒక్కరోజు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచులు10 ఎంపిటిసిలు జడ్పిటిసి ఎంపీపీ మండలంలోని కార్యదర్శులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు గ్రామాల అబివృద్ధి కావాల్సిన ప్రణాళికలు తయారుచేయుటకు ఈ శిక్షణను ఎంత ఉపయోగించుకొని గ్రామాభివృద్ధి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు

# శివాలయాలలో కార్తీక మాస పూజలు





సిద్ధవటం మేజర్‌న్యూస్ కార్తీకమాసం 2వ సోమవారం పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని శివాలయాలలో పూజలు ఘనంగా జరిగాయి. లంకమల అభయారణంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోన, కపర్థీశ్వర స్వామికోన, జ్యోతి శివలింగాలు, సిద్ధవటం సిద్టేశ్వర ఆలయం, భాకరాపేట శివాలయం, కనుమలోపల్లిలో వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వేకువ జామునుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు సోమాబాబు ఆధ్వర్యంలో మహాలింగ్వేర స్వామికి రుద్రాభిషేకం అర్చనలు పూజలు నిర్వహించారు.

# మన్నూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అలీ



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట రూరల్ సీఐగా మహమ్మద్ అలీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న సిఐ డి. రామాంజ నేయుడును ఉన్నతాధికారులు విఆర్‌కు పంపారు. సిఐ ఆలీ మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఆపదవస్తే 9121100573 నెంబర్‌కు ఫోన్ చేయండి, అందుబాటులో ఉంటానన్నారు.

# కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం



రామాపురం మేజర్‌న్యూస్: కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలిచే పార్టీ ఒక్కతెలుగుదేశం పార్టీనే అని పార్టీమండల తెలుగు యువత అధ్యక్షుడు ఐటిడిపి ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి, తెలుగుదేశం నాయకుడు హరినాథ్ రెడ్డి అన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని హసనాపురం పంచాయతీలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందితే 2 సంవత్సరాలు ఆటో ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు టిడిపి కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలిచి నిలుస్తుందని అన్నారు టిడిపి సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజు అంత్యక్రియ ఖర్చులకు పదివేలు అందిస్తున్నారు కార్యకర్తల కుటుంబలకు ఉపాధి విద్య వైద్యం పార్టీ సాయం అందిస్తున్నారు దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు కల్పించని వసతులు టిడిపి కల్పించిందన్నారు టిడిపికి ఆవిర్భావం నుండి కార్యకర్తలే వెన్నుముక గా ఉన్న పార్టీ అన్నారు కార్యకర్తలకు పార్టీఅండగా నిలవాలనే ఉద్దేశంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పార్టీ సభ్యులకు ఎన్నో స్కీములు తీసుకురావడం జరిగింది ప్రజల నుండి పార్టీ సభ్యత్వం పొందడానికి అనూహ్య స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో రాయచోటి నియోజక వర్గ ఐటీడీపీ ఛాంపియన్ మండల తెలుగు యువత నాయకులు ఐటిడిపి కార్యకర్తలు గణేష్ ధన పాల్గొన్నారు

# మనస్తాపంతో యువతి ఆత్మహత్య



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజం పేట మండలం ఊటుకూరు గ్రామంలో సోమవారం బోనం నవ్య (24) అనే యువతి ఉరి వేసుకుని బల వన్మరణం చెందింది. ఉపాధి నిమిత్తం మృతురాలి తల్లి కువైట్‌లో ఉంటూ ఇటీవల తిరిగి వచ్చి నవ్యకు పెండ్లి సంబంధాలు చూస్తోంది. తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నవ్య విఆర్ఏగా ఉద్యోగం చేస్తున్న నానమ్మ సంరక్షలో ఉంది. వివాహం చేసుకున్న బిడ్డల తండ్రిని నవ్య ప్రేమించినట్లు తెలిసింది. అతన్నే పెండ్లి చేసుకుంటానని పట్టుపడడంతో, ప్రేమించిన వ్యక్తిని కాదని వేరే సంబంధాలు చూడడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనస్తాపంతో నవ్య ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగు చిన్నారులు, వృద్ధులకు అన్నదానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి.ప్రభాకర్ రెడ్డి డాక్టర్ వై.పి.ఉషారాణి కుమార్తె బెంగుళూరు,కొలంబియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అరవిందా రెడ్డి, తన పుట్టినరోజు వేడుక సందర్బంగా ప్రతి సంవత్సరం లాగే వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం నందు సోమవారం ఉదయం,మధ్యాహ్నం రాత్రి భోజనాలు ఏర్పాటు చేశారు. ఉదయ్ మోహన్ రెడ్డి తన మేనకోడలు డాక్టర్ అరవిందా రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి దివ్యాంగులకు, వృద్దులకు పంచి పెట్టారు. ప్రతి సంవత్సరం మా కుటుంబంలోని అందరి పుట్టినరోజులను ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమంలో జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందనీ డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం అరవింద రెడ్డి మరియు సతీష్ కుమార్ రెడ్డి తరుపున వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి అందరికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,వృద్దులు పాల్గొన్నారు.

# చింతామకులపల్లిలో ఉపాధి అంతా లోపభూయిష్టమే

## అన్ని అధికారాలు ఫీల్డ్ అసిస్టెంట్‌కే ... చేసేది యంత్రాలతో... పెట్టేది కూలీల పేర్లు

కురబలకోట మేజర్‌న్యూస్ చింతామకులపల్లి పంచాయతీలో కూలీలకు ఉపాధి లేదు. మొత్తం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ కే.. ఇక్కడికి టెక్నికల్ అసిస్టెంట్ పుష్ప అసలు వెళ్ళదు.. ఏపీవో వెంకటేష్ అంతకంటే వెళ్లరు.. అంత మంజునాథే.. యంత్రాలతో పనిచేసి కూలీల పేర్లతో బిల్లులు పెట్టుకుని దిగ మింగుతుంటాడు. ఏపీడి ది కురభలకోట మండలానికి చెందిన వ్యక్తి కావడం విశేషం .ఏపిడి అధికారులతో యంత్రలాతో పనులు చేస్తే లోపలేస్తా. కేసులు పెడతా అంటు ప్రగల్భాలు పలుకుతూంటాడు.గత ఇరవై ఏళ్ళు గా ఈ ఫీల్డ్ అసిస్టెంట్ యంత్రలాతోనే పనులు చేస్తున్నాడు.. లక్షలకు లక్షలు ఉపాధిహామీ నిధులు దండుకుంటున్నారు.మొత్తం పనులు జేసీబీ తోనే చేస్తాడని అదే గ్రామస్థులు చెబుతున్నారు. వారు పిర్యాదు చేసిన పట్టించుకోలేదంటున్నారు. ఏపిఓ, టి.ఏ. లు తమకు తెలియకుండా ఎలాంటి పనులు చెయ్యరాదని హుకుం జారీ చేస్తారు. అయితే ఒక ఫీల్డ్ అసిస్టెంట్ తమకు పనులు తెలియకుండా చేయించాడని, చేయి చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి ఆమె ఇక్కడ జరిగే పనుల వైపు కూడా కన్నెత్తి చూడరు.కొలతలు కూడా చెయ్యరు.అన్ని అతడే చేసిది. అతడు చెప్పిందే కొలత. తీసిందే ఫోటో. ఇక్కడి ఏపీఓ, టిఏ ఎవరు వెళ్ళరంటే అతని పట్ల వారికున్న నమ్మకమా, లేక గమనించుకోవడమా అన్నది తెలియలేదు. మిగతా వారిపై అవాకులు చవాకులు వదిలే ఏపీవో ఇతని పట్ల ఉదాషినత ఎందుకు. అసలు ఏమి జరుగుతుందో ఏపీఓ టిఓ లకు మాత్రమే తెలియాలి. గత 20 ఏళ్ళుగా మంజునాథ చేసేది ఇదేనని గ్రామస్తులు చెబుతున్నారు. అతనిపై చూపే దయ మిగతా వారిపై ఎందుకు చూపరు. ఏది ఏమైనా చింతామకులపల్లి పంచాయతీలో జరిగే ఉపాధి హామీ పనులు మొత్తం లోభూయిష్టమే. ఇకనైనా పై అధికారులు స్పందించి ఇతని పై తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యువతకు ఆదర్శనీయం.. మౌలానా అబుల్ కలాం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర సమర యోధులు, భారత తొలి విద్యాశాఖ మంత్రి 'మౌలానా అబుల్ కలాం ఆజాద్' అసమాన విద్యావేత్తతో పాటు గొప్ప పరిపాలకుడని, ఈ తరం యువతకు ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని ప్రజా ఫిర్యాదుల హాలులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిధి గా హాజరవ్వగా.. ఆయనతో పాటు.. మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర సంగ్రామంలో గాంధీ, నెహ్రూలతో చురుగ్గా మౌలానా అబుల్ కలాం పాల్గొన్నారని తెలిపారు. అరబిక్, పర్షియన్, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో ఆయన నిష్ణాతులని పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్,అఖిల భారత విద్యా కౌన్సిల్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఢిల్లీ యూనివర్సిటీలను అబుల్ కలాం ఆజాద్ స్థాపించడం జరిగిందని గుర్తుచేసారు. భారత విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేపట్టినందుకు గాను స్వాతంత్ర భారత దేశంలో మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమితులైనారు అన్నారు. అదేవిధంగా వీరి జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం"గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు. 1992లో దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను కూడా ప్రకటించారని ఇంతటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి షేక్ ఇమ్రాన్, ఆల్‌మేవ చైర్మన్ ఫరూక్, మాజీ ఉర్దూ అకాడమి చైర్మన్ షేక్ జీలాన్, మక్దూమ్ బుకారి, సలావుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, సామ్యేలు, ఇతర మైనార్టీ నాయకులు, మన్సూర్ నాయకులు, ఇతర మత పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో వచ్చిన అర్జీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### తాసిల్దార్ శివరాం రెడ్డి



కమలాపురం, మేజర్ న్యూస్ : గత పది రోజులుగా జరిగిన గ్రామ సభలో వచ్చిన భూ సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని తాసిల్దార్ శివరామిరెడ్డి తెలిపారు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు సచివాలయ సర్వేర్లతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామమునందు రీ సర్వే పై గ్రామసభ నిర్వహించామని ఈ గ్రామసభలలో చాలామంది రైతులు భూ సమస్యలపై అర్జీలు ఇచ్చారని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు రీ సర్వేలోని తప్పులను వందకు వంద శాతం డిసెంబరు నెలాఖరులోపు చేసి తీరాలని తెలిపారు మండలంలోని 12 గ్రామాల్లో ఇప్పటి వరకు రైతుల నుంచి 697 అర్జీలు వచ్చాయన్నారు. వీటిల్లో ఎల్పీఎంలోనే సరి చేయాల్సినవి ఎన్ని, ఎల్పీఎంలోనే జాయింట్ సబ్ డివిజన్ చేయాల్సినవి ఎన్ని ఉన్నాయో వాటిని వేరు చేసుకోవాలన్నారు. ఎల్పీఎంలో తప్పులు సరిచేయాలంటే జేసికి పంపాలని, అక్కడ నుంచి వచ్చాక రైతులకు కావాలంటే దాంట్లో సబ్ డివిజన్ చేయించాలన్నారు. ఎల్పీఎంలోని జాయింట్ సబ్ డివిజన్ను మీరే ఇక్కడే చేయించాలన్నారు. వీఆర్వో, గ్రామ సర్వేయర్ ఒక టీంగా పని చేసి వాటికి సంబంధించిన రిపోర్టు తయారు చేయాలన్నారు. ఇసుకను అనుమతి ఇచ్చిన రీచ్లో మాత్రమే తోలుకోవాలన్నారు. మండలంలోని విభరాపురం వద్ద పెన్నా నదిలో రీచ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్కడ లోడింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు మాత్రమే వసూలు చేసి ఉచిత ఇసుకను అందిస్తారన్నారు. రైతులే మేము లోడింగ్ చేసుకుంటామంటే ఉచితంగానే అందిస్తారన్నారు. ఉచితం కదా అని ఎక్కడబడితే అక్కడ నుంచి తోలుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. యంత్రాలతో ఇసుకను తీయరాదని, ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే ఇసుకను తోలుకోవాలని పేర్కొన్నారు. ఎలక్షన్ డీటీ ఆహల్య, రీ సర్వే డీటి శ్రీకాంత్, వీఆర్వ సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.

# చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడుతున్న సైకో

### దేహశుద్ధి చేసిన గ్రామస్తులు





కురబలకోట, మేజర్ న్యూస్ -అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడిన సైకో నరసింహారెడ్డికి గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటన కురబలకోట మండలం ఎస్.సి.కాలనిలో చోటుచేసుకుంది. వివరాలు తంబల్లపల్లె మండలం , కోసువారి పల్లె గ్రామం కుప్పలోళ్ళపల్లె కు చెందిన గంగిరెడ్డి కుమారుడు నరసింహ రెడ్డి (48) గత వారం రోజులుగా గ్రామంలో సంచరిస్తూ ఉన్నారు.నరసింహ రెడ్డి కి మతిస్థిమితం లేదు సోమవారం మధ్యాహ్నం చిన్నారులు పాఠశాల బ్రేక్ సమయంలో బహుర్భూమికి వెళ్లిన నలుగురు చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడుతుండగా గ్రామస్తులు గమనించి సైకోని పట్టుకొని దేహశుద్ధి చేశారు.గ్రామంలో తిరుగుతూ గ్రామంలో అన్నం అడుక్కుని తినేవాడని అన్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పాఠశాల బ్రేక్ సమయంలో బహుర్భూమికి వెళ్లిన సమయంలో చిన్నారులపై అఘాయిత్యానికి పాల్సినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సైకోని పోలీసులు అదుపులో ఉంచుకొన్నారు.అనంతరం ముదివేడు ఎస్.ఐ దిలీప్ కుమార్ చిన్నారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం సైకోగా ఉన్న నరసింహ రెడ్డి పై కేసు నమోదు చేసి సైకాలజిస్ట్ దగ్గర చూపించి అరెస్ట్ చేస్తామని అన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా

### ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్: పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం దగ్గర కు వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకుం టూ వైయస్సార్సీపి ప్రతి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తానని ప్రజా దర్బార్‌లో పార్లమెంట్ సభ్యు లు వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని అధికార టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా ఖండిస్తూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో అరాచక పాలన కొనసాగుతుందని ఆరోపిస్తూ, కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో చెడు సాంప్రదాయానికి తెరలేపిందని, రాష్ట్రంలోని వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను నిర్బంధిస్తూ భయాందోళన గురిచేస్తున్నారని, సోషల్ మీడియా కార్యకర్తలు మద్దతుదారులు ఎవరు భయపడవలసిన అవసరం లేదని, వైసిపి పార్టీ వారికి అండగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు అని, రాబోవు రోజులన్నీ మనవేనని ఎవరు అధైర్యపడకుండా కలిసికట్టుగా వైసిపి ప్రభుత్వం వచ్చేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి సీట్లో గాఢనిద్రలో భర్త



బదేల్, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సీట్లో కూర్చొని ఎంపిపి భర్త... గాఢ నిద్రలోకి జారుకున్నారు. అధికారులు ఏమి చేయలేక చోద్యం చూస్తూ ఉండిపోయారు. ప్రజాప్రతి నిధుల వ్యవస్థలో తమకేదో మేలుచేస్తారని ప్రజలు తమ విలువైన ఓటు వేసి మండల ప్రెసిడెంట్‌గా ఎన్నుకుంటే ప్రజా ప్రతినిధులుగా మహిళలు ఉన్న ప్రాంతాలో ఆయా కుటుంబీకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాల్సిన ఎంపిపి స్థానంలో భర్త ఆవింధంగా సీటులో కూర్చోవడం ఎంత వరకు సమంజమని ప్రజలు, ప్రతిపక్షాలు విమర్శలకు దారితీస్తున్నాయి. ఉన్నతాధికారులు ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎంపీపీ సీటులో గాఢ నిద్రలో ఎంపీపీ భర్త...!

## ఎవరు ఏమనుకుంటే నాకేమి..
## ఏమీ అనలేక చోద్యం చూస్తున్న అధికారులు.

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎవరు ఏమనుకుంటే నాకేం అనే ధోరణిలో మండల అధ్యక్షురాలు కుర్చీలోనే రాజసముత్ కునుకు తీసిన ఎంపీపీ భర్త బిజీవేములరామసుబ్బారెడ్డి వివరాల్లో వెళితే బద్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు బిజి వేముల రవణమ్మ కొనసాగుతూ ఉన్నది పని నిమిత్తమై పట్టణానికి వచ్చిన ఎంపీపీ భర్త అలిసిపోయాడో ఏమో గాని ఏకంగా మండల పరిషత్ అధ్యక్షురాలు అయిన తన భార్యకు అధికారులుఏర్పాటుచేసిన కుర్చీసీట్లో నిరాడంబరంగా గాఢ నిద్రలోకి వెళ్లిపోయారు. సోమవారం కావడంతో మండలంలోని సమస్యలను మండల అధ్యక్షురాలికి విన్నవించేందుకు మండల కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఎంపీపీ చాంబర్ వద్దకు వెళ్లి చూడగా ఎంపీపీ కూర్చోవాల్సిన స్థానంలో ఆమె భర్త నిద్రిస్తున్న చూసి ఇదేమి చోద్యం అని విస్తు పోయారు. ఇది ప్రభుత్వ కార్యాలయము లేక ఆయన సొంత గెస్ట్ హౌస్ ఆ అని ప్రజలు విమర్శించుకోవడం విశేషం. ఈ విషయం కార్యాలయంలోని సంబధిత అధికారులకు సిబ్బందికి తెలిసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నించారు. కార్యాలయంలోని అధికారులు సిబ్బంది ఇంకా వైసీపీ ప్రభుత్వమే ఉందని అనుకుంటున్నారో ఏమోగానీ ఆయనను ఎంపీపీ సీట్లో కూర్చోకూడదు అనే చెప్పే ధైర్యం లేకపోవడం ఏమిటి అని



ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీ పార్టీ మత్తు విడి అధికారులు ప్రస్తుతం ఉన్నది కూటమి ప్రభుత్వంలో విధులు నిర్వహిస్తున్నామని తెలుసుకోవాలనిఅన్నారు. మరల ఇటువంటి సంఘటనలు కార్యాలయంలో జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తిసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

## ప్రిన్సిపల్ డాక్టర్ వినోద్ కుమార్



కమలాపురం, మేజర్‌న్యూస్: సిఎస్ఎస్ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ, పీజీ కళాశాల(స్వ)లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన విద్యారంగానికి చేసిన సేవను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2008వ సంవత్సరం నుండి జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది అని తెలియజేశారు. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే విద్య ఎంతో అవసరమని విద్య యొక్క ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను, ప్రయోజనాలను తెలిపారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డి. వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదవడం వారి ప్రథమ కర్తవ్యం అని చెప్పాడు. ఉచిత నిర్బంధ విద్యను గురించి విద్యా హక్కు చట్టాన్ని గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం లక్ష్మయ్య విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు సులభంగా చేరుకోవచ్చని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రెండవ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.అయ్యవారిప్ప, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాక్షేత్రంలో కళాభారతి హస్తకళా మేళ

కడప సిటి, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతగాంచిన చేనేత హస్తకళ సాంస్కృ తిలో అంతర్భా గమైన చేనేత హాస్థకళలను ప్రోత్సహం తో అందబాటులోనికి తెవడం గొప్ప పరిణామమని హస్థ కళాభారతి మేళా అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. సోమవారం తౌలిత పూజకార్య క్రమాలతో ప్రారంభించి అనంతరం అయన మాట్లాడుతూ కడప నగరం కాలక్షేత్రంలో ఈ నెల 11నుండి డిసెంబర్ 1వ తేదీవరకు ప్రదర్శన ఉంటుందన్నారు. వ్యవసా యం తర్వాత ప్రాధానమైనది చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచ దేశాలు అబ్బురపరిచే కళా నైపుణ్యం గల హస్తకళాకారులు భారతదేశంలో ఎంతోమంది శ్రీమంతులు ఉన్నప్పటికీ ఉపాధి కరువై జీవనోపాధి వెతుక్కోవడం విచారకరమన్నారు మనం బతుకుతూ పదిమంది బ్రతికించడమే అనే సంకల్పంతో చేనేత హస్త కళాకారుల సంక్షేమ కోసం నిరుద్యోగుల దివ్యాంగుల శ్రేయస్సు కోసం వారి జీవనోపాదల కోసం ప్రభుత్వం మీద ఆధారపడకుండా నిరుద్యోగులుగా ఉండిపోకుండా సమాజశ్రేయస్సుకే దాదాపు వంద మంది కళాకారుల స్వయం సహాయక సంఘం గా ఏర్పడి కళాభారతి చేనేత హస్థ కళా సంక్షేమ సంఘం హైద్దరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసుకొనిత యారు చేసిన చేనేత వస్రాలు హస్థకళా రూపాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విందంగా పెట్టామానారు. ఈ ప్రదర్శనలో పోచంపల్లి, బెడ్షీట్స్, డ్రస్ మెటీరి యల్స్ ' శారీస్ కళంకారి ఖాదీ వస్త్రములు మంగళగిరి



చీరలు, బ్లౌజు మెటిరీయల్స్ వరంగల్ టవల్స్, లుంగీలు హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు ఈ గద్వాల్, చీరాల డ్రెస్ మెటీరియల్స్, చీరలు జైపూర్ బెడ్ షీట్స్, టాప్స్, స్కర్టు మధ్యప్రదేశ్ మహేశ్వరి కాటన్ చీరలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు, ఖాదీగ్రామోద్యోగ్ ఆయుర్వేద ఔషధాలు, హైదరాబాద్ బంజారా ఉత్పత్తులు లెదర్ బ్యాగ్లు, జ్యూట్ బ్యాగులు ఈ ఇమిటేషన్ జ్యూయలరీ, అలంకరణ పుష్పాలు ఈ 1 గ్రా గోల్ అభరణములు, గాజులు మొదలగునవి అందుబా టులో ఉన్నాయాన్నారు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# స్వామి వివేకానంద ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం ఓబులాపురం సాగిలేరు నది ఒడ్డున వెలసిన వివేకానంద ఆశ్రమంలో కర్నాటి దంపతులు కర్నాటి వెంకటరెడ్డి కర్నాటి శ్వేతారెడ్డి వారి ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బద్వేల్ తెలుగుదేశం పార్టీలో తన అంటూ గుర్తింపు ఏర్పాటు చేసుకొని చెరగని ప్రేమను నిలుపుకున్న కర్నాటి శివారెడ్డి గారు తన ప్రజా జీవితంలో శివారెడ్డి అంటే ప్రజల మనిషి ప్రజల కోసమే పుట్టి పెరిగిన వ్యక్తిగా గుర్తింపు పొందినాడు శివారెడ్డి గారు మరణించి దాదాపు రెండు దశాబ్దాలు దాటిన నేటికీ కూడా ఆయన పేరు ఈ తరాని యువతకు ఎంతో స్ఫూ ర్తిగా నిలుస్తుంది కర్నాటి శివారెడ్డి గారంటే పేదల నాయకుడు బడుగు బలహీన నాయకుడు కుల మతాలకు అతీతంగా రాజకీయ నాయకుడు మన శివారెడ్డి గారు ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కర్నాటి వెంకట్ రెడ్డి, కడప జిల్లా మాజీ పార్లమెంటు అధ్య క్షురాలు కర్నాటి శ్వేతారెడ్డి, అక్కంపేట గోపాల్ రెడ్డి, ఉప్పలూరు పీరా రెడ్డి ,బ్యాంకు సుబ్బారెడ్డి ,సుబ్బారెడ్డి ,వెంకటరెడ్డి ,రమణయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, షరీఫ్, శేషారెడ్డి బోయిల్లా, జోగేశ్వరరావు,సిలార్ ,పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష:



కడప సిటి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ కలెక్టర్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు "ముందస్తు పరీక్ష- క్యాన్సర్ నుండి రక్ష కార్యక్రమంలో" భాగంగా ఎన్‌సిడి 3.0 సర్వే 14 తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రతి గృహమునందు నివసిస్తున్న 18 సంవత్సరములు పైబడిన స్త్రీ, పురుషులకు షుగరు, బి.పి, రక్త పరీక్ష మరియు నోరు, రొమ్ము, గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు ఉచితముగా నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమములో పాలు పంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 14తేదీ నుండి . "రాష్ట్రీయ బాల స్వా సీయ్య కార్యక్రమంలో" భాగంగా ప్రతి అంగన్వాడి సెంటర్ నందు మరియు ప్రతి ప్రభుత్వ పాఠశాలల నందు పిల్లలకు, విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ గారు తెలియజేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల సర్వే కార్యక్రమమునకు సంబంధించిన గోడపత్రాలు (పోస్టర్స్) బ్యానర్స్ మరియు స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన హెల్త్ కార్డ్స్, పోస్టర్స్ ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ గారు, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, డిఎంహెచ్వో డాక్టర్ నాగరాజు, ఎన్ సిడి నోడల్ ఆఫీసర్ డా. రమేష్, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఈవో, ఐ సిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, డిసిహెచ్ఎస్ హిమదేవి, డిఎంవో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

## యజమాని డి.కె.రెడ్డి



కడప సిటి, మేజర్‌న్యూస్: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే తమ ధ్యేయమని ఇటలీ పిజ్జా వరల్డ్ షాప్ ప్రొప్రైటర్ డి కె రెడ్డి అన్నారు సోమవారం నగరంలోని కార్పొరేషన్ కాంప్లెక్స్ సంధ్యా సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఇటలీ పిజ్జా వరల్డ్" కేంద్రాన్న ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి షాపు ప్రారంభించారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం డి కె రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల రుచికరమైన "ఇటలీ పిజ్జా"లు లభిస్తాయన్నారు ఇవి తయారు చేయడంలో 10 సంవ త్సరాల అనుభవం ఉందని చెప్పారు నగరంలో ఇది రెండవ షాప్ అని చెప్పారు శు భ్రమైన సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఇలాంటి వి పెద్ద పెద్ద నగరాల్లో ఉండేవని కడపలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు కావున నగర ప్రజలందరూ ఒక సారి తమ షాప్ ను సందర్శించా లని కోరారు కావసిన వారికి డోర్ డెలివరీ కూడా ఉంటుందని చెప్పారు నగర ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. శుభకార్యాలకు ఆర్డర్ల పైన కూడా సప్లై చేయబడుతుందని చెప్పారు ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి (టిడిపి,), నాగేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, పూజారి సుబ్రహ్మ ణ్యం ఆయన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్యకర్తల అరెస్టులు అప్రజాస్వామికం

## వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామికమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే వైసీపీ శ్రేణులు, సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు అన్నారు. వైసీపీపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతుంటే అన్యాయంగా, అక్రమంగా అరెస్టలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలను, మరీ ముఖ్యంగా వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందుకు విరుద్ధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ పార్టీ ప్రజల తరపున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లోనే మద్యం, ఇసుక అక్రమ రవాణా చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల యువ నాయకులు లక్ష్మారెడ్డి, మధు రెడ్డి , హర్షద్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ జయంతి వేడుకలు - ఏపీటీఎఫ్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ కార్యాలయంలో సత్తార్ మాట్లాడుతూ దేశంలో అజాద్ విద్యాభివృద్ధికి చేసిన సేవ గురించి తెలియజేయడం జరిగింది. అజాద్ చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఇప్పుడైనా ప్రభుత్వాలు ప్రాథమిక విద్య మీద ద్రుష్టి పెట్టాలని రమణారెడ్డి కోరారు. ఈ సమావేశం నందు. శ్రీనివాసుల రెడ్డి, . రామభూపాలరెడ్డి, సీతారామి రెడ్డి, సుబ్బయ్య, అన్వర్ భాష, కృష్ణారెడ్డి, ఖాసీంవల్లీ,శేషారెడ్డి వెంకటరామిరెడ్డి రామమోహనరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థిలు మౌలానా అబుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష



కడప, మేజర్‌న్యూస్ : స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ముందుకు నడవాలని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా అన్నారు. సోమవారం నా అబుల్ కలం ఆజాద్ జయంతి సందర్భంగా రాయల్ కరీం అసోసియేషన్ తయారు చేసిన పోస్టర్లను ఆయన విడుదల చేయడం జరిగినది. ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి బాగా చదివి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌ల ఉపాధ్యాయులగా పేరు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సంస్థ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరిముల్లా. ఎస్వీ యూనివర్సిటీ ఉర్దూ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఏ. సత్తార్. మహిళా కళాశాల ఉర్దూ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ షాజిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




పులివెందుల రూరల్ మేజర్ న్యూస్: పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారు. స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ,మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం.సాంబయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుదాం

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నగరి గుట్టు ప్రాంతంలో సోమవారం సాయంత్రం నాటు సారాయి వలన కలిగే అనర్ధాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది – ఈ కారక్రమానికి కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నాటుసారాయి వలన కలిగే నష్టాల గురించి నాటు సారాయిని నిర్మూలించడానికి ప్రజలందరిని భాగస్వాములు కావలని, నాట్ సారాయి రహిత ప్రాంతాంగ తీర్చిదిద్దవులని తెలిపారు. ఈ కార్యక్రమాలో పులివెందుల ఎమ్మార్వో నజీర్ భాష, మరియు పులివెందుల టౌన్ ఎస్సై విష్ణు నారాయణ నాటుసారాయి తాగడం వలన కలిగే అనర్ధాల గురించి సూచనలు సలహాలు అందించారు. ఎఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి, నగరిగుట్ట కౌన్సిలర్ మలికార్జున, ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది ఆంజనేయులు ప్రసాదు నగరగుట్ట ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం

## టిడిపి జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పి జయరామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గండిరోడ్డులో ప్రజా సమస్యల వినతులు స్వీకరించేందుకు ఆయన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజలు అందించిన వివిధ సమస్యల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్వి రమేష్, నాయకులు రామాంజనేయరెడ్డి, రెడ్డికిషోర్, కంతూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగకు ఆత్మీయ సమ్మేళనం




జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: మంద కృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు యస్సి వర్గీకరణ సాధించి మొదటిసారి కడప జిల్లాకు వస్తున్న మంద కృష్ణమాదిగ ఉమ్మడి కడప జిల్లాకు 17వ తేదీ నా వస్తున్న తరుణంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని ఎం ఆర్‌పిఎస్ మైలవరం మండలం ఇంచార్జిల ఆధ్వర్యంలో చిన్న కొమెర్ల గ్రామంలో మాదిగ రక్త బంధువులకు మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు బొంతల ఓబులేసు, సుబ్బగాళ్ళ నరసింహులు, బొంతల నాగన్న,మేకల ఆంజనేయులు, ఓబులేసు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.